# LBRCE-CSI Student Branch Inauguration

LBRCE-CSI Student Branch was inaugurated on 28th Aug, 2014 in Administrative Block at LBRCE, Mylavaram.

The program initiated by welcoming the dignitaries, then lighting the lamp followed by the prayer song.

Firstly, Dr. S.Naganjaneyulu, student branch counselor outlined the agenda of the CSI student branch and advantage of being a member.

LBRCE-Director Dr. E.V. Prasad explained how competitive is the industry in the outside world and how CSI provides a platform to nurture the skills of students for a better career.

Later Dr. Chandrasekharam, former professor NIT Warangal Congratulated LBRCE for creating the right platform which enhances the employability of the students.

The Chief Guest Dr.P.Thrimurthy, former President of CSI shared his experiences in CSI and explained to the students, the benefits of being a CSI member. He congratulated the college for encouraging CSI and the students for active participation in CSI.

He dwelt on **"professionalism with right attitudes".** He has thrown light on software engineering, objective of education, expectation of industry, professionalism & skill set.

Students expressed gratitude for talk. The students on behalf of whole LBRCE assured that his wards will be made worthy and they make a proper utilization of CSI.

Finally the program concluded with vote of thanks.




LBRCE-CSI Student Branch Inauguration




LBRCE-CSI Student Branch Inauguration

ఆంధ్రజ్యోతి 29/8/14




సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ ప్రసాద్

# ఎల్బీఆర్‌సీఈలో సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచి ఆవిష్కరణ

మైలవరం: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల్లో సీఎస్ఇ, ఐటీ, ఎంసీఏ విద్యార్థుల ప్రయోజనార్థం సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీఎస్ఐ ఫార్మర్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ పి.తిరుపతి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులు మార్పులను గమనించాలని విద్యతోపాటు కంప్యూటర్‌రంగంలో మెళకువలను తెలుసుకోవాలని తద్వారా సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ ద్వారా విద్యార్థిని, విద్యార్థులు కంప్యూటర్ రంగంలో ప్రొఫెషన్ డెవలప్‌మెంట్, లీడర్‌షిప్‌లను అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఇ.వి ప్రసాద్ మాట్లాడుతూ కంప్యూటర్ రంగానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు చక్కని అవకాశమన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకుని, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మర్ ప్రొఫెసర్ నిట్ వరంగల్ డాక్టర్ ఆర్.చంద్రశేఖరం, ఐటీ విభాగాధిపతి డాక్టర్ ఎన్.రవిశంకర్, సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ డాక్టర్ యస్.నాగాంజనేయులు, సీఎస్ఐ, ఐటీ, ఎంసీఏ విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈనాడు 29/8/14

# సాంకేతిక పరిజ్ఞానంతోనే నైపుణ్యం

మైలవరం, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రస్తుత సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సీఎస్ఐ పూర్వ అధ్యక్షుడు పి. రామ్మూర్తి పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సీఎస్ఈ, ఐటీ, ఎంసీఏ విద్యార్థుల ప్రయోజనార్థం సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచిని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు మార్పులను గమనిస్తూ ఎప్పటికప్పుడు మెళకువలను తెలుసుకోవాలని సూచించారు. బ్రాంచి ద్వారా కంప్యూటర్ రంగంలో, వృత్తి నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంచుకోవచ్చని సూచించారు. డైరెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ కంప్యూటర్ రంగానికి చెందిన విద్యార్థులకు మంచి అవకాశమని చెప్పారు. కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటీ పూర్వ ప్రొఫెసర్ ఆర్. చంద్రశేఖరం, ఐటి విభాగాధిపతి రవిశంకర్, కౌన్సిలర్ ఎస్. నాగాంజనేయులు, పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డైరెక్టర్ ప్రసాద్

[illegible] 29/8/14

## ఎల్‌బిఆర్‌సీఈలో 'సిఎస్ఐ' విద్యార్థుల విభాగం ఆవిష్కరణ

మైలవరం, ఆగస్టు 28 (ఐఎన్ఎన్): స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఐ విద్యార్థుల విభాగాన్ని సిఎస్ఐ మాజీ అధ్యక్షుడు ప్రొఫెసర్ టి త్రిమూర్తి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన, మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలోని విద్యార్థులు కాలానికనుగుణంగా వచ్చిన మార్పులను గమనించి పోటీ ప్రపంచంలో ధీటుగా విద్యను అభ్యసించాలని సూచించారు. సిఎస్ఐ కోర్స్ చదువుతున్న విద్యార్థులు కంప్యూటర్ రంగంలో ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్, లీడర్‌షిప్‌ను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. సిఎస్ఐ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేశారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఆర్ చంద్రశేఖరం, కళాశాల డైరెక్టర్ డా. ఇవి ప్రసాద్, ఐటి విభాగాధిపతి డా. ఎం రవిశంకర్, సిఎస్ఐ బ్రాంచ్ కౌన్సిలర్ డా. ఎస్ నాగాంజనేయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

[illegible] 29/8/14

## ఎల్‌బీఆర్‌సిలో సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ అవిష్కరణ

మైలవరం, అగస్టు 28, ప్రభాతవార్త

స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్‌ను సీఎస్ఈ, ఐటీ, ఎంసీఏ విద్యార్థిని, విద్యార్థుల ప్రయోజనార్థం ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఈవీ ప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఐటీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ రవిశంకర్, బ్రాంచ్ కౌని ్సలర్ డాక్టర్ యస్ నాగాంజనేయులు, సీఎస్ఈ, ఎంసీఏ విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రొఫెసర్ తిరుమూర్తి ప్రొఫెషనల్ విట్ రైట్ అటిట్యూస్ అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం సీఎస్ఈ, ఐటీ, ఎంసీఏ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 29/8/14

## ఎల్బీఆర్‌సీఈలో సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ ప్రారంభం

మైలవరం : మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈవీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల ప్రయోజనార్థం ఈ బ్రాంచ్‌ని ప్రారంభించామని, ముఖ్య అతిథిగా సీఎస్ఐ ఫార్మర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ త్రిమూర్తి, వరంగల్ నిట్‌కు చెందిన ఫార్మర్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రశేఖరం, ఐటీ విభాగాధిపతి డాక్టర్ రవిశంకర్, సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ డాక్టర్ నాగాంజనేయులు, ఐటీసీ కో-ఆర్డినేటర్ రాజారెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారని వివరించారు.